# TELANGANA STATE PUBLIC SERVICE COMMISSION

**Notations :**

1.Options shown in green color and with ✔ icon are correct.

2.Options shown in red color and with ✖ icon are incorrect.

| | |
|---|---|
| **Question Paper Name :** | 28 Paper Code Telugu 21st May 2022 Shift 2 |
| **Subject Name :** | 28 Paper Code Telugu |
| **Duration :** | 180 |
| **Total Marks :** | 100 |
| **Display Marks:** | No |
| **Calculator :** | Normal |
| **Magnifying Glass Required? :** | No |
| **Ruler Required? :** | No |
| **Eraser Required? :** | No |
| **Scratch Pad Required? :** | No |
| **Rough Sketch/Notepad Required? :** | No |
| **Protractor Required? :** | No |
| **Show Watermark on Console? :** | Yes |
| **Highlighter :** | No |
| **Auto Save on Console?** | Yes |
| **Change Font Color :** | No |
| **Change Background Color :** | No |
| **Change Theme :** | No |
| **Help Button :** | No |
| **Show Reports :** | No |
| **Show Progress Bar :** | No |

## 28 Paper Code Telugu

| | |
|---|---|
| **Group Number :** | 1 |
| **Group Id :** | 881891490 |
| **Group Maximum Duration :** | 0 |
| **Group Minimum Duration :** | 180 |
| **Show Attended Group? :** | No |
| **Edit Attended Group? :** | No |
| **Break time :** | 0 |
| **Group Marks :** | 100 |
| **Is this Group for Examiner? :** | No |
| **Examiner permission :** | Cant View |
| **Show Progress Bar? :** | No |
| **Revisit allowed for group Instructions? :** | No |

| | |
|---|---|
| **Maximum Instruction Time :** | 0 |
| **Minimum Instruction Time :** | 0 |
| **Group Time In :** | Minutes |
| **Navigate To Group Summary From Last Question? :** | No |
| **Disable Submit Button During Assessment? :** | No |

# 28 Paper Code Telugu

| | |
|---|---|
| **Section Id :** | 881891490 |
| **Section Number :** | 1 |
| **Section type :** | Offline |
| **Mandatory or Optional :** | Mandatory |
| **Number of Questions :** | 1 |
| **Number of Questions to be attempted :** | 1 |
| **Section Marks :** | 100 |
| **Display Number Panel :** | Yes |
| **Group All Questions :** | No |
| **Enable Mark as Answered Mark for Review and Clear Response :** | Yes |
| **Maximum Instruction Time :** | 0 |
| **Section Instructions :** | |

English :
Absolute

| | |
|---|---|
| **Sub-Section Number :** | 1 |
| **Sub-Section Id :** | 881891490 |

**Question Number : 1 Question Id : 88189140090 Question Type : SUBJECTIVE Consider As Subjective : Yes Calculator : None Response Time : N.A Think Time : N.A Minimum Instruction Time : 0**

**Correct Marks : 100**

## May - 2022

## The Translation Test, Paper - II, Telugu

# Translation from Telugu into English

**(Without Books)**

**Time: 3 Hours** **Marks: 100**

ఈ కింది పేరాలను ఆంగ్లంలోకి అనువదించండి.

నేను చెరువును. సమాజానికి కల్ప తరువును. అన్ని వృత్తులూ కొనసాగడానికి ఆధారాన్ని. ఉత్పాదక శక్తులకు ఊతాన్ని. వ్యవసాయానికి ప్రధానమైన వనరును. ఆబాలవృద్ధులను అలరించే పర్యాటక కేంద్రాన్ని. వినోదాన్ని పంచే వేదికను. సంస్కృతిని ప్రతిబింబించే అద్దాన్ని. కళలకు ప్రేరణను. సామెతలు, జాతీయాలు, పాటలకు జన్మస్థలాన్ని. పరోపకార భావాన్ని చాటే పవిత్ర గ్రంథాన్ని. మనుషులనే కాదు, పశు పక్ష్యాదులను కూడా సమాదరించే సమతా కేంద్రాన్ని. సమాజంతో అల్లుకుపోయిన విడదీయరాని బంధాన్ని.

నాలుగు ముద్దలు కడుపులోకి దిగాలంటే వ్యవసాయం చేయాల్సిందే. ఆ వ్యవసాయానికి ఆధార కేంద్రాన్ని. నేను నిండితే అందరికి చేతినిండా పనే. మత్స్యకారులు నా చేపలతో వ్యాపారం చేసుకోగలుగుతున్నరు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎందరో నన్నాశ్రయించి హాయిగా బతుకుతున్నరు. ఒక రకంగా చెప్పాలంటే నేను ఉత్పాదక ప్రేరణా శక్తిని. నేను లేని పల్లెను ఊహించుకోవడమే కష్టం.

నా నీరే కాదు నా మట్టి కూడా మీకెంతో ఉపయోగపడుతది. నా ఒండ్రు మట్టి ఎంతో సారవంతమైనది. అది సహజ ఎరువు. అందుకే దీనిని బండ్ల మీద ఎక్కించి రైతులు సగౌరవంగా పొలాలకు తోలుకుంటారు. నాలోని ఔషధ గుణాలు ఆయుర్వేద వైద్యులకు బాగా తెలుసు. నా ఒండ్రు మట్టి చికిత్సతో తీవ్ర జ్వరాలు కూడా మటుమాయమైతవి.

సంస్కృతి తో ముడిపడ్డ జీవితం నాది. బతుకమ్మ పండుగకు నా వైభోగం ఇంతింతనరానిది. అమ్మలక్కలందరూ బతుకమ్మలతో నా దగ్గరికే వస్తారు. ఈ విభిన్న పూలతోనే నీటి కాలుష్యం దూరమైతది. మన సంప్రదాయాల వెనుక ఎన్నో శాస్త్రీయ రహస్యాలున్నయి. బతుకమ్మను నా నీటిలోనే వదులుతరు. అలల ఉయ్యాలపై బతుకమ్మ సాగిపోతుంటే చూడ ముచ్చటగా ఉంటుంది. వినాయక చవితి పండుగ సందర్భంగా గణపతి మూర్తులు నా ఒడికే చేరుతయి.

కవులు, కళాకారులకు నేనంటే ఎంత ఇష్టమో! కవులు నాపై ఎన్నో పాటలు, పద్యాలు, కథలు రాశారు. వారు రాసిన పాటలను గాయకులు పాడుతుంటే ప్రజల్లో ఎంతో చైతన్యం! ఎందరో చిత్రకారులు నా దృశ్యాలను చిత్రించి భేషనిపించుకున్నరు. కాలమేదైనా, నాకేమైనా మీ కొరకే జీవిస్తున్నా. చెట్లను పెంచండి. తద్వారా వర్షాలను ఆహ్వానించండి. నేను నిండేటట్లు మీ బతుకమ్మ పండేటట్లు చూసుకోండి.

@@@@@